నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం | ఏప్రిల్ 21, 2024 | www.navatelangana.com

జూన్ 10లోగా పనులను పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను జూన్ 10 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, డీఆర్‌డిఓ కౌసల్యాదేవిలతో కలసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిపై సంబం ధిత అధికారులు, మండల సమాఖ్య సంఘాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 647 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ లను ఏర్పాటు చేశామని, వీటిలో ఇప్పటి వరకు 319 పాఠశాలల్లో అభివద్ధి పనులను ప్రతిపాదించి అందులో 78 అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. మిగిలిన పాఠశాలలు చేప ట్టాల్సిన పనులు గుర్తించి వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో విద్యుత్,నీరు, టాయిలెట్స్ మొదలగు పనులన్నీ కమిటీల ఆధ్వర్యంలో రూ 25వేల లోపు చేపట్టి మే మొద టివారంలో గా పూర్తి కావాలన్నారు. కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రూ.25 వేల పైబడి గుర్తించిన పనులు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో జూన్ 10 లోగా 100 శాతం పూర్తి కావాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు యాప్ ద్వారా ఆన్‌లైన్ నమోదు తప్పనిసరన్నారు. ఈ సందర్భంగా యాప్‌లో నమోదు చేసే విధానాన్ని దశ్య శ్రవణ ద్వారా వివరించి సందేహాలను నివృత్తి చేశారు.

ప్రణాళిక బద్ధంగా సానిటేషన్ పనులు నిర్వహించాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రణాళిక బద్ధంగా సానిటేషన్ పనులు నిర్వహిం చాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. శనివారం ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సానిటరీ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటు చేసిన శానిటేషన్ సమీక్ష సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగుసూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ల పరిధిలో ఎన్ని కిలోమీటర్ల మేర డ్రైనేజీ ఉందో అవగాహన ఉండాలని, డ్రైనేజీలు శుభ్రపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు వెళ్ళాలని, పని పూర్తి కాగానే స్థానికుల సంతకాలు తీసుకోవాలని, డిప్యూటీ కమిషనర్లు, శానిటేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, వారంలో రెండు రోజులు ప్రజా మరుగుదొడ్లను సందర్శించి నిర్వహణ తీరును తెలుసుకోవాలని, ప్రతీవారం శానిటేషన్ నిర్వహణపై సమీక్షించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరిం చారు. మలేరియా విభాగ సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ ఏయే డివిజన్‌లలో ఫాగింగ్ నిర్వహిస్తున్నారో రిజిస్టరు నిర్వహించాలని, నిర్ధారణ కొరకు స్థానిక డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంతకం తీసుకోవాలని, బల్దియా వ్యాప్తంగా నీరు ఆగిఉండే ప్రాంతాలు జాబితా తయారుచేసి అందజే యాలని ఈ సందర్భంగా కమిషనర్ సిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ఆరోగ్య అధికారి డా.రాజేష్ వెటర్నరీ అధికారి డా. గోపాల్ రావు, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



హనుమ కొండ బస్టాండ్‌లో బస్సు డ్రై వర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదవ శాత్తు బస్సు టైర్ కింద పడి రెండు కాళ్లు కోల్పోయిన మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కవాటి రాజక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతున్న రాజక్కను శనివారం శ్రీకాంత్ సందర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.2వేలు నగదు ఆర్థిక సహాయం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రమాదం జరిగి 8 రోజులు గడుస్తున్నా ఇంతవరకు స్థానిక ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులు ఎవరు కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ అధికారుల స్పందించి రాజక్క కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి జస్వంత్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం, సాయికిరణ్, పరిమళ, అనూష, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటులో డాక్టర్ల మధ్యే పోటీ..

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ముఖాముఖి
- 'అరూరి'తో బీఆర్ఎస్‌కు నష్టం..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ ఇక్కడి నుండి 3.50 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్య బరిలోకి దిగారు. బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని వదులుకొని కావ్య తన తండ్రితో కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్‌కు గట్టిదెబ్బ తగిలింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ గట్టి అభ్యర్థిని రంగంలోకి దించడానికి సమయం తీసుకుంది. ఎట్టకేలకు బీఆర్ఎస్ అభ్యర్థిగా వరంగల్ అర్బన్ జెడ్పీ ఛైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను రంగంలోకి దించారు. బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సైతం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరి అభ్యర్థిగా పోటీకి దిగారు. బీజేపీ అభ్యర్థి గతంలో బీఆర్ఎస్ నేత కావడంతో అరూరి రమేష్‌తో బీఆర్ఎస్ అభ్యర్థి నష్టపోయే అవకాశముందన్న వాదనలు వినిపిస్తున్నాయి. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. మిగతా 6నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించడం గమనార్హం. కాగా 'కడియం' సైతం కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రాతినిధ్యం లేకుండాపోయింది. దీంతో రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్‌శ్రేణులు పార్టీ విజయం కోసం పనిచేస్తున్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల ఓట్లను పరిశీలిస్తే ఈ నియోజకవర్గంలో 1.60లక్షల ఓట్లు కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ కంటే అధికంగా ఉన్నాయి. ఆరుగ్యారెంటీల్లో 5 గ్యారెంటీల ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయ డంతో విజయంపై ధీమాతో వుంది.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పోటీపడుతుండగా, పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యనే తీవ్రంగా వుండే అవకాశముంది. బిజెపి అభ్యర్థి అరూరి ర మేష్ ఆర్థికంగా బలవంతుడైనా ఆయా నియోజకవర్గాల్లో బిజెపికి కేడర్ లేకపోవడంతో గట్టి పోటీనివ్వడం అంతాసులభం కాదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పాలకుర్తి, భూపాలపల్లి, పరకాల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 6లక్షల 63 వేల 556 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీకి 5లక్షల 3 వేల 298 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 1 లక్షా 4 వేల 533 ఓట్లు రావడం గమనార్హం. ఇదిలా వుంటే 2019 పార్లమెంటు ఎన్నికల్లో టీ ఆర్ఎస్ అభ్యర్థి దయాకర్‌కు 6 లక్షల 12 వేల 498 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి దొ మ్మాటి సాంబయ్యకు 2 లక్షల 62 వేల 200, బిజెపి అభ్యర్థి చింతా సాంబమూర్తికి 83 వేల 777 ఓట్లు మాత్రమే వచ్చాయి.

డాక్టర్ల మధ్యే పోటీ..

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి ఇద్దరూ డాక్టర్లే పోటీ చేస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ వైద్యవిద్యలో పట్టభద్రులు కావడం విశేషం. ఈ ఎన్నికల్లో వీరిద్దరి మధ్యే పోటీ వుండనుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. డాక్టర్ కావ్య 'కడియం' ఫౌండేషన్ ఛైర్మన్‌గా గత కొన్నేండ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తున్న విషయం తెలిసిందే. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తెగా కావ్య సుపరిచితురాలు. గత ఎన్నికల నాటి నుండి కావ్య పోటీ చేస్తారన్న ప్రచారం ప్రతిసారి జరుగుతూనే వుంది. ఎ ట్టకేలకు కావ్య కాంగ్రెస్ అభ్యర్థిగా రంగం లోకి దిగింది. డాక్టర్ కావ్యకు పార్లమెంటు నియోజకవర్గంలో ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు చెందిన వారు కావడంలాభించే అంశం. ఇదిలావుంటే బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కు మార్ ఉ మ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ వైస్‌ఛైర్మన్‌గా పనిచేశారు. తాజాగా ఎల్కతుర్తి నుండి జెడ్పీటీసీగా ఎన్నికై వరంగల్ అర్బన్ జెడ్పీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకర్గాల్లో ఒక్క బీఆర్ఎస్ ఎ మ్మెల్యే లేకపోవడం మైనస్‌గా పరిణమించింది.

బీజేపీ ఆశలు..

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఎట్టిపరిస్థితుల్లో గెలవాలని బిజెపి అధినాయకత్వం పక్కా స్కెచ్‌తో పనిచేస్తుంది. ఇందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను బిజెపి అభ్యర్థిగా రంగంలోకి దించింది. వర్ధన్నపేట నియోజకవర్గంలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 'అరూరి' ఓడిపోయారు. గతంలో ఈ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో విజయం సాధించిన 'అరూరి' ఈసారి ఓటమిని ఊహించలేకపోయారు.

ఈ క్రమంలో బీఆర్ఎస్ టికెట్‌నాశించిన దక్కకపోవడంతో బిజెపిలో చేరారు. 'అరూరి' ఆర్థికంగా బలంగా వుండడం, బీఆర్ఎస్ పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలుండడంతో ఏకంగా ఈ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ భావిస్తుంది.

బీఆర్ఎస్‌కు 'అరూరి' స్ట్రోక్..

బిజెపి అభ్యర్థిగా అరూరి రమేశ్ రంగంలో వుండడం బిఆర్ఎస్‌కు నష్టం కలిగే అవకాశాలు అధికంగా వున్నాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న 'అరూరి' ఈ ఎన్నికల్లో వారి సహకారాన్ని కోరే అవకాశముంది. దీంతో పలువురు బిఆర్ఎస్ నేతలు వారి అభ్యర్థికి కాకుండా 'అరూరి'కి సహకరించే అవకాశముందని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ఓటింగ్ ఎలాగూ బిజెపికి మారే అవకాశముండదు. దీంతో 'అరూరి' పోటీ బిఆర్ఎస్‌కు తీరని నష్టం కలిగించే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ దక్కే ఛాన్స్ వుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ లేవుట్‌లో నిర్మాణాలు, హద్దురాళ్ల కూల్చివేత



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111లో అక్రమ లేవుట్‌లో నిర్మాణాలను, హద్దు రాళ్లను మున్సిపల్ అధికారులు కూల్చేశారు. ఈ నెల 17న నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'అసైండ్ భూముల్లో వెలిసిన వెంచర్‌లు' అనే కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ శ్రీనివాస్ ఆదేశానుసారం శనివారం పట్టణ ప్రణాళికాధికారి ఆర్.వీరస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది లేవుట్ ప్రదేశాన్ని సందర్శించారు. కాంక్రీట్ నిర్మాణాలను, ప్లాట్‌ల హద్దు రాళ్లను తొలగించారు. అసైండ్ భూముల్లో నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధమని, అనుమతులు ఇవ్వడం కూడా నిషేదమని అధికారులు చెప్పారు. అనుమతి లేకుండా నిర్మాణాలు, లేవుట్ చేసినట్లయితే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి : జీడబ్ల్యూఎంసీ కమిషనర్

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనులలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శనివారం కమిషనర్ హన్మకొండ పరిధి వడ్డేపల్లి బండ్‌పై కొనసాగుతున్న అభివద్ధి పనుల పురోగతి క్షేత్రస్థాయిలో పరిశీలించిసమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంపౌండ్ పనులతో పాటు సందర్శకులు వీక్షించడా నికి వీలుగా పనులు, సైకిల్ ట్రాక్ ల్యాండ్ స్కేపింగ్ పనులను జూన్ వరకు పూర్తి చేయాలని, కాం ట్రాక్టర్ పిఎంసి ఇరువురు సమన్వయంతో పనిచేసి బండ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కరీంనగర్ ప్రధాన రహదారి ఏల్లాపూర్ వద్ద గ్రాండ్ ఎంట్రెన్స్ ఏర్పాటు పనులను పరిశీలిం చిన కమిషనర్ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు.ఏనుమాముల ప్రాంతంలోని బాలాజీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించిన కమిషనర్ ఏర్పాటు బాగుందని, హనుమకొండ ప్రాం తంలో కూడా ఇదే తరహాలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఎస్ ఈకు సూచించారు. నర్సంపేట ప్రధాన రహదారి వద్దగల గ్రాండ్ ఎంట్రన్స్ పనులను పరిశీలించిన కమీషనర్ నెలలోగా స్టీల్ ఏర్పాటు పనులు పూర్తిచేయాలన్నారు. క్రిస్టియన్ కాలనీలో పర్యటించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎన్ఎం క్లబ్ వద్ద కొనసాగుతున్న జంక్షన్ బ్యూటిఫికెషన్ పనుల్లో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ రమేష్, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, డిఈ లు సంతోష్ బాబు, రవికుమార్, సారంగం, రంగారావు, కష్ణ మూర్తి, అజ్మీరా శ్రీకాంత్, ఏఈ హరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు కరుణాకర్, సంపత్‌రెడ్డి, ఇశ్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిధులను వృథా చేసే కుట్రలో కాంగ్రెస్ పాలకులు : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.200 కోట్లు మంజూరు చేయించి పనులు మొదలుపెట్టామని, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన పనులు, ప్రభుత్వం మారడంతో పనులు మానేసి ప్రజలకు అన్యాయం చేస్తూ వచ్చిన నిధులను వృథాచేసే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారితోపాటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లనిధులు మంజూరు చేపించి పనులు మొదలుపెట్టామని. కానీ ప్రభుత్వం మారడంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను వినియోగించుకొని అభివద్ధి చేసి ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి, వచ్చిన నిధులను వృథాచేసి నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తయినా ఏ ఒక్క అధికారులతో నియోజకవర్గ అభివద్ధి కొరకై సమీక్ష సమావేశాలు నిర్వహించిన దాఖలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ఒక డ్రామా అని అన్నారు. ప్రజలను ఆకర్షించుకొని సీట్లు గెలిచేందుకే కొత్త డ్రామాకు తెరలేపారని ఎంత ఆశతో మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజానీకానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ప్రజలందరూ గమనిస్తున్నారని ఇప్పటికే ప్రజలలో మార్పు వచ్చి కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. రైతుల పండించే ధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500లు ప్రోత్సాహం అందిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు దానిని ఆచరణలో పెట్టలేదని అన్నారు. మద్దతు ధర కల్పిస్తూ క్వింటాల్‌కు రూ.500లు ప్రోత్సాహం ఇస్తే తప్ప కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. రైతులకు, తెలంగాణ ప్రజానీకానికి కేసీఆర్ దిక్కు అని అన్నారు. ప్రజల కష్టం తెలిసిన నాయకుడు కేసీఆర్ మాత్రమేనని కేసీఆర్‌ని నమ్ముకుంటే తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్‌అభ్యర్థి మాలోత్ కవిత అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడంతో పాటు, భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. కార్యకర్తలందరికీ అండగా కేసీఆర్ ఉన్నారని, ప్రత్యేక లాయర్ ని ఏర్పాటు చేసి కార్యకర్తలపై కేసులు తొలగించి, వారి సంక్షేమానికి 10 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. అభివృద్ధికి విడుదల చేసిన నిధులు సక్రమంగా వినియో గించుకోవాలంటే ప్రతిపక్ష పార్టీలో ప్రశ్నించే గొంతుకగా నేను ఉండాలని అన్నారు. కార్యకర్తలు అందరూ గ్రామ గ్రామాన ప్రచారం చేపట్టి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ రామస్వామినాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసిలు బోడ భారతి పూలు, షేక్ సుభాన్ బిమౌలానా, కాస ప్రవీణ్, లావుడ్య రమేష్, గుగులోతు సుమన్, గొర్రె కవిత రవి, బాదావత్ హట్య క్లస్టర్ బాధ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఫలితాల్లో సెయింట్ థెరిస్సా విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్‌విద్యార్థులు గురుకుల ప్రవేశాల ఫలితాల్లో సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్ల యాకుబ్ రెడ్డి తెలిపారు.నాలుగవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ట్రెస్‌లో పాఠశాలలోని విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించడంతో విద్యార్థులు ప్రవేశ పరీక్షలు ఫలితాల్లో ర్యాంకులు సాధించారన్నారు. పాఠశాల విద్య అందించడంతోపాటు వివిధ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా శిక్షణనిప్పించి ర్యాంకు తెప్పించడంలో నిష్ణాతులైన సెయింట్ థెరిస్సా హై స్కూల్ ఉపాధ్యాయులతో విద్యార్థుల సర్వతోముఖ్భివద్ధితోకి కృషిచేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు గత ఐదారు సంవత్సరాలుగా పాఠశాల విద్యను పూర్తిస్థాయిలో అందించడంతోపాటు ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాలకు సైతం శిక్షణ ఇస్తున్నామన్నారు. గురుకుల ప్రవేశాలు పొందిన 28 మంది విద్యార్థులను కరస్పాండెంట్ చల్లా యాకుబ్‌రెడ్డి, ప్రిన్సిపల్ చల్లా మమతారెడ్డి, ఉపాధ్యాయునిలు అనిత, రమ్య, ప్రశాంతి, లావణ్య ,వరలక్ష్మి, దేవేందర్, రమేష్ ,సుధాకర్ ,శ్రీనివాస్, శ్రీకాంత్ లు అభినందించారు.

23న కేయూలో సదస్సు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించే నూతన జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీలో ఏప్రిల్ 23న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామర్స్ సెమినార్ హాల్ ఉదయం 10 గంటలకు సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు ప్రజాస్వామికవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు వలన జరిగే పర్యావసనాలు ఈ సదస్సులో చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్‌రెడ్డి, రెహమాన్, బి. నరసింహారావు, భాష బోయిన సంతోష్, మాలోత్ రాజేష్, శివ కుమార్, సాయికిరణ్, పథ్విరాజ్, జస్వంత్, పరిమళ, వేల్పుల చరణ్ మచ్చ పవన్ కళ్యాణ్, నరేందర్ , బండారి పథ్వీరాజ్, అనూష, కావేరి, మమత, లక్ష్మి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

పోశయ్య కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకకు చెందిన కోగీల పోశయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతని కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉండడం, ఉండడానికి ఇల్లు లేకపోవడంతో స్పందించిన జాగృతి యువత రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ దాతల సహాయంతో 21,600 సేకరించాడు. శనివారం ఆ కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోగీల బిక్షపతి, కిరణ్, రమేష్, పద్మ, శిరీష, నాగెల్లి సురేష్, సర్దార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | ఏప్రిల్ 21, 2024 | www.navatelangana.com

నియోజకవర్గాలకు ఈవీఎంల కేటాయింపు పూర్తి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించిన పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎంల)ను కేటాయించారు. శనివారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌యార్డులోని ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల కేటాయింపు జరిగింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంల కేటాయింపు జరగగా హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములకు తరలించగా వాటిని అక్కడ భద్రపరిచి సీల్‌వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలకు ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ, పరకాల ఏఆర్వోలు వెంకటేష్, నారాయణ, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివద్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని పత్తిపాకకు చెందిన గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల బాలకిషన్, కూనూరు రాజయ్య, సభ్యులు వీరగాని ప్రకాష్, రంజిత్, కూనూరు బక్కయ్య, బొల్లేపల్లి పోషాలు, స్కైలాబ్, తడక కరుణాకర్, బత్తిని కుమారస్వామి, రావుల తిరుపతితోపాటు పలువురు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే జీఎస్ఆర్ తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కొత్త, పాత లేకుండా కార్యకర్తలందరూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వైద్యుల వెంకటరాజురెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐరబోయిన రాజు, ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి, వలిహైదర్ పాల్గొన్నారు.

మే 2న రెడ్ల కృతజ్ఞత సభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ప్రకటించినందున మే నెల 2న కేఎల్ఎన్ కన్వెన్షన్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సభ నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. హనుమకొండలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మాటతప్పిందని కొత్త ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మే 2న కరీంనగర్ రోడ్ లోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాలు లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల నర్సింహ రెడ్డి, నల్ల రాజిరెడ్డి, మాడుగుల పాపిరెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, జైహింద్‌రెడ్డి, చల్ల నర్సింహరెడ్డి,చందుపట్ల నర్సింహరెడ్డి, విజయారెడ్డి, స్వామిరెడ్డితో పాటు 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

20లోపు పనులను పూర్తి చేయాలి

- మెప్మా పీడీ భద్రునాయక్



నవతెలంగాణ-శాయంపేట

అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను మే 20 లోపు పూర్తిచేయాలని మెప్మా పిడి, మండల ప్రత్యేక అధికారి బి. భద్రునాయక్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పనుల పురోగతి, చేయాల్సిన కార్యాచరణపై అవగాహన సమావేశం ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ భద్రునాయక్ పాల్గొనిమాట్లాడారు. వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని 24 గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, వీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా తేలికపాటి వర్షం



నవతెలంగాణ-కమలాపూర్

ఆరు కాలం కష్టపడి పండించిన పంట అకాలవర్షం చేత వరి ధాన్యం తడిసిముద్దయింది. శనివారం మండల వ్యాప్తంగా అకాల వర్షం రావడంతో వరి ధాన్యం ఐకెపి, పిఎసిఎస్ సెంటర్లలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. మండల వ్యాప్తంగా తేలికపాటి వర్షం మాత్రం రావడంతో ఆ తేలికపాటి వర్షంతో వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్ కప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఏదిఏమైనా వర్షం అధికంగా లేకపోవడంతో మండల వ్యాప్తంగా రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు ఉండే అవకాశం ఉండడంతోరైతులు ఆందోళన చెందుతున్నారు.

గురుకుల ఫలితాల్లో నవోదయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన తెలంగాణ గురుకుల (విటిజి) సెట్-2024 ప్రవేశపరీక్ష ఫలితాలలో 17 మంది విద్యార్థులు సీట్లు సాధించగా, రెండో ఫేజ్ లో 9 మంది విద్యార్థు లు సీట్లు సాధించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ తెలిపారు. ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు పాఠశాలలోని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇవ్వగా 26 మంది విద్యార్థులలో షణ్ముఖశ్రీ, హర్షిని, శశి, అను, వైష్ణవి, అభిజ్ఞ, అక్షిత, హారిక, బిందుశ్రీ, వరుణ్, నవతేజ్, సాయిహర్ష, వరుణ్ తేజ్, వర్షిత్, మోక్ష, నవ్యశ్రీ, హర్షిని సీట్లు సాధించినట్లు తెలిపారు. మిగిలిన 9మంది విద్యార్థులు కూడా సెకండ్ ఫేజ్ లో సీట్లు సాధించనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను, ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ అనురాధ అభినందించారు.

సఖి సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

సఖి కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకో వాలని కేస్ వర్కర్లు హరిత, వినీల అన్నారు. శాయంపేట గ్రామంలో శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్‌సెంటర్ పై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. చిన్నపిల్లలు లైంగిక వేధింపులకు గురి కావడం జరుగుతుందని, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చిందని వివరించారు. మహిళల కోసం తీసుకువచ్చిన గృహహింస చట్టం అమలు తీరుపై వివరించారు. సమస్యలపై సహాయం కోసం సఖి కేంద్రంకు వచ్చే మహిళలకు కౌన్సిలింగ్, న్యాయ, పోలీసు, వైద్య సహాయాలతో పాటు, తాత్కాలిక వసతి అందించబడుతుందని తెలిపారు. సమస్యలు గల మహిళలు, బాలికలు సఖి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందుకోసం 0870-2452112, టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలని సూచించారు.

అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం





నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో అకాల వర్షానికి రైతన్నలు ఆగమాగం అవుతున్నారు. గత రెండు రోజులుగా వడగళ్ల వాన అకాల వర్షాలతో వందలాది ఎకరాల్లో పంటలు నీళ్ల మునిగాయి. చేతికొచ్చిన పంట అమ్ముకుని కష్టాలు గట్టెక్కిస్తాయి అనుకుంటే ధాన్యం ఎండబోసిన కళ్ళల్లోనే ధాన్యం తడిసిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అయితే సమయానికి టార్పాలిన్లు లేకపోవడంతో వరదల్లో వడ్లు కొట్టుకపోయయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలుచేయాలని టార్పాలిన్లు తక్షణమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జిల్లాలో ప్రధానంగా వరంగల్, జిల్లాలోని హనుమకొండ, జనగామ, ధర్మసాగర్, ఎలుకతుర్తి, కాజీపేట వేలేరు మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయని ప్రధానంగా జనగామ జిల్లాలో వారం రోజులైనా ధాన్యం కాంట అవడం లేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ తరిగొప్పుల మండలంలో భారీవర్షం కురవడంతో వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి జనగామ జిల్లా ఉప్పుగల్లు ,తిమ్మంపేట తో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లుతడిసి ముద్దయ్యాయి. కాగా గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు ఈదురు గాలులతో పలుచోట్ల చెట్లు నేలకొరకగా పలుచోట్ల కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా గత వారం రోజులుగా వేసవి తాపంతో ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించింది.

ఎల్కతుర్తి : అసలే వర్షాకాలంలో నష్టపోయి, యాసంగి సీజన్‌లో కాస్తా పంటలు సమృద్ధిగా పండి అప్పులు తీరుతాయన్న ఆశతో ఉన్న రైతన్నల పరిస్థితి దీనంగా తయారైంది. మండలంలో సుమారు 9వేలకు పైగా ఎకరాల్లో వరి పంట వేశారు. అందులో 30శాతం మాత్రమే కోత కోశారు. ఇంకా 70శాతం పంటచేలల్లో ఉంది. ఈ సమయంలో అకాల వర్షం కురవడంతో వరిపంట కోసిన రైతన్న ధాన్యం తడిసి ముద్దయి నష్టపోయాడు. వరి పంట కోయని రైతన్న చేలాల్లో వరి ధాన్యం రాలిపోయి తీరని నష్టాన్ని గురయ్యారు. అందులో ఇంకా అధికారులు తాలు లేకుండా ధాన్యం తీసుకువస్తేనే కొంటామని మిల్లర్లు అధికారులు కొర్రీలు పెట్టి రైతన్న తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండలంలో సుమారు 25 ఎకరాల్లో మామిడి తోటలో మామిడికాయలు రాలిపోయి. రైతులకు నష్టం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి రైతన్నని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టెట్ పై స్పష్టత ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సీనియర్ నాయకులు అంజాద్‌అలీ ఉద్యోగ విరమణ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, పాఠశాల సెక్రటరీ కాజా షరీఫ్ అధ్యక్షత వహించగా చావా రవి మాట్లాడుతూ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉండాలన్న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు తన వైఖరి వెల్లడించలేదని, వెంటనే ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌పరీక్షపై స్పష్టత ఇవ్వాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఏప్రిల్ 23 నాడు రిలీవ్ చేయాలని, వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి నిర్వహించాలని, అలాగే పర్యవేక్షణాధికారి పోస్టులు డీఈఓ, డిప్యూటీ డీఈవో, డైట్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. అలాగే జూన్లో పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ సకాలంలో పంపిణీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలకు నిధులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్‌రాజు,పెండెం రాజు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు , ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, అజ్మీరా రాజారాం, కోశాధికారి డి.కిరణ్‌కుమార్, రవూఫ్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, రేణుక, లింగమూర్తి, కుమారస్వామి, పల్లె శ్రీనివాస్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలు లో భాగంగా నాగయ్యపల్లె, లింగమడుగుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లింగమడుగుపల్లిలో పాఠశాల ఉపాధ్యాయులు నూతన గదుల మంజూరు కావాలని కోరారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల కొరకు అక్కంపేట లోని ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు వున్నాయా అని ఆరా తీశారు. మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ చేతన్ రెడ్డి, పిఆర్ ఎఈ లత, ప్రత్యేక అధికారి జ్యోతిరాణి, ఏపీఓ రాజిరెడ్డి, ఏపీఎం లలిత, పంచాయతీ కార్యదర్శులు సునీల్,లావణ్య, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

59 సార్లు రక్త దానం చేసిన ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ నగరానికి చెందిన సీనియర్ గణిత ఉపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్ శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆర్గనైజేషన్ యందు 59 వ సారి రక్తదానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. 20 సంవత్సరాల క్రితం తన తోబుట్టువు శస్త్ర చికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తం అవసరపడగా తను తన మిత్రులు తొలిసారి రక్తంఇచ్చి ఒక వ్యక్తి రక్తం ఆవశ్యకత తెలుసుకున్నామని చెప్పారు.అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కనీసం మూడుసార్లు రక్త దానం చేస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. 2017 జూన్ 12న ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆనాటి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ గారి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ రక్త దాత అవార్డు ను అందుకున్నందుకు గర్వంగా ఉందని శ్రీనివాస్ తెలిపారు.

బహిరంగ సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఏప్రిల్ 24న కాజీపేట మండలం మడికొండ ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ బహిరంగసభా స్థలాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని గోపాలపురం ఊర చెరువు







నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్‌లో ఉన్నటువంటి గోపాలపురం ఊర చెరువు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా చెరువు అభివృద్ధి కాలేదు. ప్రజా ప్రతినిధులు వేసిన శిలాఫలకాలు వెక్కిరిస్తున్నాయి. సర్వేనెంబర్ 88లో నాటి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కడియం శ్రీహరి 1998 లో సరోవర విహార మాలిక పేరుతో చెరువును అభివృద్ధి చేస్తామని శిలాఫలకం వేశారు. తర్వాత వేసిన శిల్పారామం రాష్ట్ర టూరిజం శాఖ సైన్ బోర్డును కబ్జాదారులు మాయం చేశారు. 2021 లో అప్పటి మేయర్ గుండా ప్రకాష్, శాసనసభలు ఆరూరి రమేష్ బ్యూటిఫికేషన్ ఆఫ్‌గోపాలపురం ఊర చెరువు ట్యాంక్ బండ్ పేరుతో శిలాఫలకం వేశారు. చెరువు చుట్టూ కట్ట పోసి వాకింగ్ ట్రాకు ఏర్పాటు చేస్తామని, మెడిటేషన్ సెంటర్‌ను నిర్మాణం చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని, ఇప్పటివరకు శిలాఫలకాలు, నాయకులు హామీలుతోనే సరిపోతుందని రోజురోజు చెరువు కబ్జాకు గురవుతుందని ఇంకా గురయ్యే పరిస్థితి ఉందని బడా నాయకులు కన్నువేశారని నాయకులు, అధికారులు ఇప్పటికైనా చెరువుకు మరమ్మతులు చేసిన నీటి సామర్థ్యం పెంచినట్లయితే గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పెరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

56 డివిజన్లో ఉన్న గోపాలపురం ఊర చెరువు పరిరక్షణకు గోపాలపురం చెరువు సర్వే నెంబర్ 88 లో గల ప్రభుత్వ భూమిలో బతుకమ్మ ఉత్సవ ప్రాంగణం ఏర్పాటు చేయాలని, 57వ డివిజన్ కేయుసి కాజీపేట 100 ఫీట్ల రోడ్డు కుడా కాలనీ సమయ నగర్ నాలా సమీపంలో గల సర్వేనెంబర్ 266లో ప్రభుత్వ భూమిలో సీఎం సమగ్ర కూరగాయల మార్కెట్/ రైతు బజారు ఏర్పాటు చేయాలని కేయుసి కాజీపేట వంద ఫీట్ల రోడ్డుకు ప్రొఫెసర్ జయశంకర్ రోడ్డుగా నామకరణం చేయాలని, మున్సిపల్ పరిపాలన శాఖ చెరువుల పరిరక్షణ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 81 అమలు చేయాలని . కాకతీయ జల వనరుల సంరక్షణ వేదిక కన్వీనర్ తుపాకుల దశరథం, కో-కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులకు వినతిపత్రాలు సమర్పించారు.

కావ్యను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ లోక్ సభ అభ్యర్థి కావ్యను అధిక మెజార్టీ తో గెలిపించాలి మండల మాజీ అధ్యక్షులు రడం భరత్ అన్నారు. మండలంలోని కొమ్మాలలో వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులతో రడం భరత్ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల దష్ట్యా సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్యకు గీసుగొండ అధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. వరంగల్ నుంచి కావ్యని గెలిపించి చరిత్రాత్మక విజయాన్ని రాహుల్ గాంధీకి బహుమానంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భోగి శీను,అన్నోతు బద్రి,రాజన్న,రాఘవేంద్ర, సమ్ములు రమేష్, భూక్యా రమేష్, నవీన్, సీతారాం, సంపత్, బాలు, రాజు, గణేష్, వెంకన్న, సుమన్, శ్రీను, నరేష్, వీరన్న, బిక్షపతి పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో నాగుపాము కలకలం



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ఎంపీడీ వో కార్యాలయ ఆవరణలో శనివా రం నాగుపాము ప్రత్యక్షమై మండ ల సిబ్బందికి కలకలం రేపింది. మండల సిబ్బంది నాగుపామును చూసి భయభ్రాంతులకు గురయ్యారు. సిబ్బందికి ఎదురైన పాము గంటపాటు బుసకొడుతూ.. ఎటుపోలేని పరిస్థితిలో అక్కడే ఉండిపోయింది. పారిశుధ్య కార్మికురాలు సోమక్క హుటాహుటిన కార్యాలయానికి చేరుకొని నాగుపామును చాకచక్యంగా చంపడంతో మండల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

హ్యూమన్ రైట్స్ జిల్లా పీఆర్ఓగా మహేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ వరంగల్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ) గా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన అడుప మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్‌హెచ్ఆర్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ షబ్బీర్‌అలీ మదాని ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్‌ఉస్మాన్‌అలీ శనివారం మహేష్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కాపాడేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

చెప్పెల శ్రీకౌముదికి సన్మానం



నవతెలంగాణ-వరంగల్

భువనేశ్వరి మాత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో భాగం గా తెలంగాణ డయాగ్నస్టిక్స్ లాబ్ మేనేజర్ చెప్పెల శ్రీకౌముదిని హన్మకొండ డీఎంహెచ్ఓ సాంబ శివరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నిస్టిక్స్‌లో లాబ్ మేనేజర్‌గా శ్రీకౌముది అతి చిన్న వయసులో ఉద్యోగం సంపాదించడం చాలా ఆనందదాయకం అన్నారు. మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భువనేశ్వరి మాత ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోత్కూరు రామేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, నమిలికొండ కిరణ్ కుమార్, చెప్పెల శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గం నడికూడ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నడికూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో రాయపర్తి మాజీ సర్పంచ్ పర్నెం తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి, మాజీ రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల విక్రమ్ రెడ్డి, ముఖ్య నాయకులు దార్న చంద్రమౌళి, పల్లె సంతోష్, రవికుమార్, చెలుమల్ల ప్రశాంత్ రెడ్డి, పంజాల సారంగపాణి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతి ఒక్కరు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ పార్టీ కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మనహల్‌రావు, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దబోయిన రవీందర్‌యాదవ్, కోడెపాక అయిలయ్య, బొట్ల అనిల్, చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి, నారగాని కుమారస్వామి, బొమ్మ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల సీట్లు సాధించిన గిరిజన విద్యార్థులు



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని మంగళి బండ తండా ప్రాథమిక పాఠశాలలో 4వతరగతి చదువుతున్న 12మంది విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయగా అందులో మొదటి లిస్టులో ఐదుగురు విద్యార్థిలు ప్రతిభ కనబర్చి ఐదవ తరగతికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, ఖాజాపరుద్దీన్, పలువురు గ్రామస్తులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివి సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. మరో రెండు మూడు లిస్టులు ఉన్నందున మిగతా వారిని కూడా సీట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంపికైనవారిలో గుగులోత్ శాన్వి, సునావత్ శ్రావణి, భానోత్ లోహిత, గుగులోత్ నందిని, అంగోత్ సంజయ్ ఉన్నారు.

మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోండి

- అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎండ తీవ్రతల వల్ల నర్సరీలలో మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ రోహిత్ సింగ్ అన్నారు. శనివారం మండలంలోని బనగారం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలను వారు పరిశీలించి మాట్లాడారు.వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అలాగే మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు వడదెబ్బ తగలకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు





పాక్షికంగా తడిసిన ధాన్యం - నేలవాలిన పంటలు



నవతెలంగాణ-జనగామ

అకాల వర్షంతో జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దైంది. అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకపోయింది. అరుగాలం కష్టపడ్డ రైతు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యం నీటి పాలైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలుచోట్ల అకాల వర్షానికి కోయడానికి సిద్ధంగా ఉన్న వరి నేల వాలింది. శనివారం ఉదయం అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. దీంతో జిల్లాలోని పలు ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిచింది. గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని నర్మెట్ట, జఫర్‌గడ్, తరిగొప్పుల, దేవరుప్పుల, లింగాలఘన్పూర్ తదితర మండలాలలో అకాల వర్షం కురిసింది. అత్యధికంగా నర్మెట్ట మండల మండలంలో 48.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో నర్మెట్టలో 48.5, జఫర్‌గడ్‌లో 45.0, స్టేషన్‌ఘన్పూర్‌లో 40.0, తరిగొప్పులలో 27.5, దేవరుప్పులలో 6.3, లింగాలఘన్‌పూర్‌లో 1.3 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది.

పాక్షికంగా తడిసిన ధాన్యం...

జిల్లాలో 1,80,500 ఎకరాల్లో వరి,14,500 ఎకరాల్లో మొక్కజొన్న, 8,096 ఎకరాల్లో మామిడి తదితర పంటలను రైతులు సాగు చేశారు. ఈదురు గాలులు వీయకపోవడంతో మామిడి తోటలకు నష్టం జరగలేదు. జఫర్‌గడ్, చిలుపూరు మండలాల్లో సుమారు 500 ఎకరాల్లో వరి నేలవాలినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ప్రధానంగా స్టేషన్‌ఘన్పూర్ మండలంలోని శివునిపల్లి, పామునూరు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అత్యధికంగా తడిసింది. అలాగే చాగల్ గ్రామంలో మొక్కజొన్న నేలవాలింది. అలాగే జఫర్‌గడ్ మండలంలోని తిమ్మాపూర్, ఉప్పుగల్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోయింది. తరిగొప్పుల మండలంలోని పోతారం, అక్కరాజుపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసింది. అలాగే మండలంలోని అంక్షాపూర్, బంజరుపల్లి, నర్సాపూర్ గ్రామాలలో పిడుగుపాటుకు ప్రజలు ఆందోళన చెందారు. నర్మెట్ట మండల కేంద్రంతో పాటు హనుమంతపూర్, అమ్మాపురం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పాక్షికంగా తడిసింది.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్

శనివారం కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యంతో రైతులు ఇబ్బంది పడకుండా మద్దతు ధర చెల్లించాలని, కొనుగోలు కేంద్రాలకు సరిపడా టార్పాలిన్లు,వేయింగ్ మిషన్లు,తూర్పాలు పట్టే మిషన్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

స్టేషన్‌ఘనపూర్ : ఒక్కసారిగా శనివారం కురిసిన అకాల వర్షానికి వరి పంట పాక్షికంగా దెబ్బతింది. మండలంలోని శివునిపల్లి, పాంనూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొద్ది పాటుగా తడిచి పోయింది. తక్షణమే రైతులు స్పందించి జాగ్రత్త పడ్డారు. మండలంలో చాగల్లు గ్రామంలో రైతు శ్రీను వేసిన రెండెకరాల మొక్కజొన్న పంట నెలవాలింది. కొద్దిపాటి వర్షాభావంతో అంతగా పంట నష్టం ఏమీ జరగలేదని, ప్రాథమిక అంచనాతో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. పక్కాగా సర్వే చేపట్టి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ప్రభుత్వం చెల్లించేలా అధికారులు స్పందించాలని రైతులు వేడుకుంటున్నారు.

తరిగొప్పుల : అకాల వర్షంతో రైతులు ఇబ్బందిపడ్డారు. శనివారం ఉదయం ఉరుములతో మెరుపులతో కూడిన వర్షానికి మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాలలో కల్లాలలో ఆరబెట్టిన ధాన్యం తడిచింది. వర్షం పడుతుండగానే రైతులు కొనుగోలు కేంద్రాలకు పరుగులు తీశారు. ఇంటి వద్ద, వ్యవసాయ బావుల వద్దకి పరిగెత్తి దాన్యం రాశులపై టార్పాలెన్, పరదలు కప్పారు. అప్పటికే కొందరు రైతుల ధాన్యం రాశులు తడిసాయి. వర్షం కారణంగా మండల పరిధిలోని నరసాపూర్ బంజరుపల్లి గ్రామాలలో పిడుగులు పడగా ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- మాజీ జెడ్పీటీసీ జగదీష్ చందర్ రెడ్డి

నవతెలంగాణ-రఘునాథపల్లి

ఈ నెల 24న రాంపూర్‌లో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని, సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ, మారుజోడు రాంబాబు, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. శనివారం మండలంలోని కుర్చపల్లి, కోమళ్ల, గోవర్ధనగిరి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రచార వానాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటు పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ పటేల్, మండలాఅధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, సీనియర్ మండల నాయకులు కొమురవెల్లి, జీడిగంటి రాజకుమార్,నీలం యువరాజ్, మండల సీనియర్ నాయకులు పోకల శివకుమార్ గుప్తా, నామాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండల కేంద్రానికి చెందిన సివిల్ ర్యాంకర్ కొయ్యడ ప్రణయ్ కుమార్‌ను శనివారం జనగామ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన ప్రణయ్ కుమార్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మన ప్రాంతం నుండి ఐఏఎస్ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి కీర్తి తెచ్చాడన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు ప్రభాకర్, లక్ష్మిలను ఆయన అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఇంటర్ అధికారి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషాను శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆంజనేయరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రెండు రోజుల క్రితం ఆంజనేయరాజు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా విధుల్లో చేరిన విషయం తెలిసిందే. గతంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారిగా పనిచేసిన బైరు శ్రీనివాస్ మార్చ్ 31న పదవి విరమణ చేయగా ఆయన స్థానంలో ఆంజనేయరాజు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవీందర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాసర వస్తువుల పంపిణీ



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండల కేంద్రానికి చెందిన పెనుగొండ కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బత్తిని దేవేందర్ గౌడ్‌కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కొమారుడు పెనుగొండ రవి, కుటుంబ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రజకులను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

- రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఈనెల 17న శ్రీరామ నామ సందర్భంగా వావిలాల గ్రామంలో శ్రీరామ నవమి పూజలు చేస్తామని వచ్చిన రజకులను అవమానపరిచిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం ఎదుట మాట్లాడారు.శ్రీరామనవమి సందర్భంగా రజకులు గుమ్మడి రాజు పాపయ్య, గుమ్మడి రాజు కొమురయ్య, సత్తయ్య, నల్లతీగల శ్రీనివాస్, గుమ్మడి రాజు శ్రీధర్ కుటుంబీకులు పూజ చేయడానికి వెళితే అదే గ్రామానికి చెందిన గంట భాస్కర్, నల్లపు అశోక్ వచ్చి ఈ గుడి మేము కట్టించాము రజకులు రామునికి పూజలు చేయకూడదని అంటూ దుర్భాషలాడారు. ఇప్పటికైనా ఉన్నత వర్గానికి చెందినవారు వెంటనే రజకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల రజక వృత్తు దారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమని హెచ్చరించారు. ఈ దుశ్చర్యను ప్రజా సంఘాలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల తీగల శ్రీనివాసు, గుమ్మడి రాజుల పాపయ్య, గుమ్మడి రాజల శ్రీధర్, పి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై నిఘా తప్పనిసరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అక్రమ మద్యం అమ్మకాలపై అధికారుల నిఘా తప్పనిసరి అని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎథిలిబన్ ఆదేశించారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికలు సజావుగా సాగడానికి అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఏసీపీ భీమ్ శర్మ అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో మూడు లక్షల రూపాయలు సీజ్



నవతెలంగాణ-కొడకండ్ల

పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో భాగంగా కొడకండ్ల పిఎస్ పరిధిలో మొండ్రాయి క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో భాగంగా శనివారం పాలకుర్తి సీఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్ టు తిరుమలగిరి వెళ్తున్న టాటా ఏసీలో 3 లక్షల రూపాయలు నగదు దొరకగా పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి నాగార్జున సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిఆర్‌పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్‌కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 ఏళ్ల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని, ఇంటి నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫార్మ్-12 ద్వారా ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 3 నుంచి 8 లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్‌లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును ఇవ్వాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా శిక్షణ నిర్వాహక నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ పెంపుకు బూత్ స్థాయి కీలకం : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు భూత్ స్థాయి కీలకంగా ఉంటుందని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జనగామ మండల, గ్రామ శాఖ అధ్యక్షులు మండల కమిటీ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా ప్రతాప్ రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్ భవానీ రెడ్డి, చౌటుప్పల్ ఎంపిపి వెంకట్ రెడ్డి తదితరులు హాజరై మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో అనుసరించవలసిన నియమాలు,బూతుస్థాయిలో ఓటింగ్ ఎక్కువ జరిగేలా చూసేందుకు మెలుకువలను చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సర్వాల నరసింగరావు, మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు కాముని జయ, మాజీ మార్కెట్ చైర్మన్ కాయదాపురం మహేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ అంబాల ఆంజనేయులు, బడికే కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా...

కొంతమంది చేసిన నమ్మక ద్రోహం వల్ల గత శాసన సభ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ కార్యకర్తలకు తాను నిత్యం అందుబాటులో ఉంటున్నానని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గంలోనూ వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బచ్చన్నపేటకు చెందిన పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిగిల్ల కనకయ్య, కర్రె ప్రశాంత్, తెలుకంటి సాయి ప్రదీప్, కత్తుల భాస్కర్, బొమ్మెన అజయ్, బావండ్లపల్లి సంజయ్, తరుణ్, గంధమల్ల నాగరాజు, మంగళంపల్లి అనిల్, పోచంపల్లి శ్రీను తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, యూత్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, బచ్చన్నపేట మండలాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, ఈదులకంటి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, అల్వాల రమేష్, దేవరకొండ రమేష్, కంటెం కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



భారీగా కాంగ్రెస్‌లో చేరికలు...

బచ్చన్నపేట : మండల కేంద్రం నుండి పలువురు నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిగిల్ల కనకయ్య, కర్రె ప్రశాంత్, తెలుకంటి సాయి ప్రదీప్, కత్తుల భాస్కర్,బొమ్మెన అజయ్,బావండ్లపల్లి సంజయ్,తరుణ్, గంధమల్ల నాగరాజు, మంగళంపల్లి అనిల్, పోచంపల్లి శ్రీను తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలాధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఈదుల కంటి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, అల్వాల రమేష్, దేవరకొండ రమేష్, కంటెం కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం

లింగాలఘనపురం : కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుండి కృషి చేయాలని జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి, మండలాధ్యక్షుడు శివకుమార్, మండల ఇంచార్జి సదానందం అన్నారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రామచంద్రగూడెం, జీడికల్, కళ్లెం, సిరిపురం, మాణిక్యపురం పలు గ్రామాలలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ కమిటీలు వేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లారెడ్డి, బాబు, రమేష్, ఎస్ రమేష్, విజయమనోహర్, మోహన్, నాగేందర్, మూర్తి, గణపతి, అనిల్, సంపత్, మండలంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంల తరలింపు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

జనగామలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను రెండు ఆర్టీసీ వాహనాలలో పోలీసు బందోబస్తు మధ్య పాలకుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల స్ట్రాంగ్ రూమ్(గోడౌన్)లో భద్రపరిచినట్లు సహాయ ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తాసిల్దారులు వెంకటేష్, అంజయ్య హుస్సేన్‌లు, కార్యాలయ సిబ్బంది, సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

ప్రతీ వాహనం పరిశీలించాలి : డీసీపీ సీతారాం



నవతెలంగాణ-బచ్చన్నపేట

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన వాహన చెక్‌పోస్టును జనగామ డీసీపీ సీతారాం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. మూడు వైపుల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పంపించాలని, అలాగే వాహన పత్రాలు కూడా చెక్ చేయాలని, ఏమైనా అనుమానం కలిగినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. వీరివెంట ఏసిపి అంకిత్, ఎస్సై సతీష్ సిబ్బంది ఉన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఏ.కమలాకర్ తెలిపారు. శనివారం పస్రా గ్రామ సరిహద్దులోని అటవీశాఖ చెక్ పోస్టు వద్ద సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం సరఫరాను అరికట్టడానికి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు వాహన తనిఖీ జరుగుతుందని, ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరించాలని అన్నారు.

ఇసుక లారీలు స్వాధీనం



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం అయ్యవారి పేట ఇసుక ర్యాంపు నుండి ప్రభుత్వ నిబంధనలకు (డిడి)వ్యతిరేకంగా అధిక లోడు మూడు నుండి ముడున్నర టన్నుల ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కి తరలించి ముగ్గురు డ్రైవర్లు ఊరు కోప్పుల దస్తగిరి, నిమ్మల సాయి, గడ్డం వినయ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసుక ర్యాంపుల నుంచి ప్రభుత్వ నిర్దేశించిన ఇసుక కంటే ఎవరైనా అధికంగా తరలించినట్లయితే వారిపైన చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత



నవతెలంగాణ-వాజేడు

గత సంవత్సరంలో పోయిన 2 సెల్ ఫోన్లను బాధితులకు అందజేసినట్లు వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం నవంబర్ నెలలో పెద్దగొల్లగూడెంకి చెందిన ఆస్వాన్ కుమార్ విద్యార్థి, వాజీడు గ్రామానికి చెందిన ఉయిక రమేష్ పంచాయత్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగరీత్య వాజీడు నుండి పేరూరుకి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వారి సెల్‌ఫోన్లను మార్గమధ్యలో పోయాయని వాజేడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాదాపు రూపాయలు 45,000 విలువ గల రెండు మొబైల్స్ ఐఎంఈఐ ద్వారా సిఇఐఆర్ మొబైల్ మిస్సింగ్ అప్‌లో రిజిస్టర్డ్ చేసి మొబైల్స్ గుర్తించి వారి మొబైల్స్ వారికీ అప్పజెప్పగా బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

చల్వాయిలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేందర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలకు ఈ వేదికగా సమాధానాలు ఇవ్వడం జరిగిందని పలు సలహాలు సూచనలు కూడా చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కాన్సిల్ రాచర్ల రాజకుమార్, పారా లీగల్ వాలంటీర్ ఊకె. శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పై నివారణ అవగాహన



నవతెలంగాణ-బయ్యారం

విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన సదస్సును శనివారం మండల పరిధిలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె.నరేష్ మాట్లాడుతూ ఇంతకు ముందు జరిగిన విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రజెంటేషన్ రూపంలో తెలిపారు. అలాగే విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తూ, విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవి బాబు, వైస్ ప్రిన్సిపల్ గీతా, విద్యుత్ అధికారులు ఎస్ఏవో సంతోష్, డిఈలు శ్రీకాంత్, విజయ్, మధుసూదన్, సునీత దేవి, ఏడిఈ ఇందిరా విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బుడుగుల లింగన్న



నవతెలంగాణ-దంతాలపల్లి

ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని కుమ్మరికుంట్ల పెద్ద చెరువులో ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. వేసవి నేపథ్యంలో పనులు చేసే చోట టెంట్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.700 పడేలా చూడాలని, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న రియాల్టర్ రాజేందర్



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిలను తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువకప్పి బొకే అందజేశారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 24న వరంగల్‌లో జరిగే బహిరంగ సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో 200 మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు 2000 మందితో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నాగరబోయిన మహేష్, పుట్ట వెంకన్న, నాయకులు బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, ముదసాని సురేష్, బసన బోయిన రాజేష్ యాదవ్, వినోద్ యాదవ్, కుమారి యాదవ్, కొలుపుల కుమారస్వామి, ఎడ్ల ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాకావత్ ధనవంతి జన్మదినం సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ ఏక్ మత్రో వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా పవన్ కుమార్, అర్జున్, మహేష్ బాబు, సంతోష్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.



సమిష్టి కృషితో లక్ష్యాలను చేరవచ్చు

- డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూరు

కార్మికుల సమిష్టి కృషితోనే లక్ష్యాలను అధిగమించవచ్చని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ బి.పద్మావతి అన్నారు. శనివారం రాత్రి టిఎస్ ఆర్టిసి ఎండి సజ్జనార్ ఇచ్చిన లక్షే లక్ష్యం అనే ఛాలెంజ్‌ని తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి, కార్మికులు, డిపో సిబ్బంది సమక్షంలో లక్షే లక్ష్యం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా ప్రతి రోజు ఒక లక్ష్య కలెక్షన్ అదనంగా తీసుకురావాలని సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సుల్లో ప్రయాణికులను 100శాతం ఓర్‌తో సర్వీస్ చేయాలని, అదేవిదంగా బిటిసి ద్వారా ఆదాయం పెంచాలని, బస్‌పాస్‌ల ద్వారా ఆదాయాన్ని ఎక్కువగా సంపాదించాలని దానికి కార్మికులు అందరు కష్టపడి లక్షే లక్ష్యం అనే ప్రోగ్రాంని విజయవంతం చేయాలని కోరారు. డిపోకు అదనపు ఆదాయం తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ రజిత, ఎంఎఫ్ విజయకుమార్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ, కండక్టర్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రీస్కూల్ డే వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని మహమూద్‌పట్నం గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో ప్రీస్కూల్ డే శనివారం నిర్వహించారు. 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల నుండి ప్రభుత్వం పాఠశాలకు పంపడం జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ దుర్గ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఆట, పాటల ద్వారా విద్య నేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన జాటోత్ శ్రీనివాస్ రెండు వారాల క్రితం మొబైల్ పోయింది. వెంటనే సీఇఐఆర్‌లో అప్లై చేయగా శనివారం ట్రేస్ చేసి మండల ఎస్సై చెన్నకేశవులు ఫోన్ శ్రీనును అప్పగించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ యాకూబ్ తదితరులు ఉన్నారు.

ఉస్మానియాలో బాలాజీకి డాక్టరేట్

నవతెలంగాణ-గూడూరు



ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను హాట్కర్ బాలాజీ స్వీకరించారు. గిరిజన గురుకుల సొసైటీ పరిధిలోని గూడూరు మండలంలోని దామరవంచ గురుకులంలో టీజీటి మాథ్స్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న హాట్కర్ బాలాజీకి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎమ్.రాములు విద్యా విభాగంలో శుక్రవారం డాక్టరేట్ అందుకున్నారు. ఏ కంపరేటివ్ స్టడీ అమాంగ్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ హైయర్ సెకండరీ స్టూడెంట్స్ ఇన్ దేయిర్ కెరిర్ అవర్నేస్ అండ్ అకాడమిక్ మోటివేషన్ అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ప్రొఫెసర్ డి.బలరాములు పర్యవేక్షణలో సిద్ధాంత పరిశోధన పూర్తిచేశారు. గిరిజన గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ చేసి డాక్టరేట్ పట్టాను పొందినందుకు బాలాజీకి గిరిజన గురుకుల సొసైటీ ఉద్యోగులు అభినందించారు. గిరిజన గురుకులంలోనే విద్యాభ్యాసం చేసి గిరిజన గురుకులంలోనే ఉద్యోగం రావడంతో పాటు గిరిజన గురుకులంలోనే ఉద్యోగం చేస్తూ డాక్టర్ పట్టాను పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని బాలాజీ తెలిపారు. విద్యా విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసేందుకు సహకరించిన ప్రొఫెసర్ డి. బలరాములు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ఆచార్యులకు, గురువులకు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, దామరవంచ గురుకుల కళాశాల పాఠశాల ఉపాధ్యాయ బృందానికి డా.హత్కర్ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. మండల డిటిఎఫ్ అధ్యక్షులుగా తూని దేవేందర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా గజ్జి మల్లేశులను ఎన్నుకున్నారు. ఎన్నిక పరిశీలకులుగా పి.హరిశంకర్ వ్యవహరించారు. మండల కమిటీ ఎన్నికలలో భాగంగా ఉపాధ్యక్షులు, కార్యదర్శులుగా శ్రీనివాస్, మంగీలాల్, కుమారస్వామి, యాకయ్య, చందా, నిర్మల, సలీమా బేగం, పవన్ రాజ్‌లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, రాజు, యాకలక్ష్మి, కోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న తెలిపారు. ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవని అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలలోని పలు పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు, మహబూబాబాద్ పట్టణంలో పలు పోలింగ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ర్యాలీలు, లక్ష్మీపురం (గూడూరు)లో అంగన్వాడి వారి ఆధ్వర్యంలో రంగోలి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పండుగ వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలుస్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, సీడీపీవో నిలోఫర్, అంగన్వాడి టీచర్లు, డిఆర్‌డిఏ సిబ్బంది శ్యామ్, అశోక్, సాంస్కృతిక కళాబృందం రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానాలకు ప్రజలు మోసపోయి.. ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించారని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై, ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా.. ఆరు గ్యారంటీల అమలులో విఫలమయ్యారని దుయ్యబట్టారు. నాయకులు సమన్వయంతో పని చేస్తూ, బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రైతుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ చేస్తున్న మోసాల గురించి వివరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోగా రూ.2లక్షల రుణమాఫీ, ధాన్యం, శనగలు, మక్కలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, లేకుంటే రైతులు కర్రుకాల్చి వాతపెడతారన్నారు. హామీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టమన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అన్యాయంగా, అక్రమంగా కేసులు పెడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రైతులు, వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు, కేసీఆర్ కిట్లు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు శ్రీరామ్ మధుసూదన్ రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు కాసాని హరీష్, వేముల రఘు, శ్రీరామ్ రాము, గుగులోత్ పటేల్ నాయక్, బోనగిరి లింగమూర్తి, చిలుక బిక్షపతి, ధారావత్ రాజేందర్ నాయక్, ఎండీ ముజీబుద్దీన్, వెంకన్న, రసాల సమ్మయ్య, రెడ్యబోయిన గంగాధర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్

నవతెలంగాణ-వెంకటాపురం



పాలెం ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ప్రాజెక్టులో నీరు లేక పంటలు ఎండిపోయాయి. రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరసా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరి పంటలను శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పాలెం ప్రాజెక్టులో చుక్కనీరు లేకుండా పోయిందని విమర్శించారు. పాలెం ప్రాజెక్టు నీటిని దృష్టిలో పెట్టుకొని వందలాది ఎకరాల వరి పంటలతో పాటు, మిర్చి, మొక్కజొన్న పంటలను రైతులు సాగుచేశారు. ఎప్పుడు గేట్లు తెరిచే ఉంచడం వల్ల ప్రాజెక్టులో నీరు వృథాగా పోయిందన్నారు. దాంతో సాగునీరు లేక రైతుల పంటలు మొత్తం ఎండిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రక్కనే ప్రవహిస్తున్న గోదావరి నదీ జలాలు ఈ ప్రాంత రైతాంగానికి చుక్క నీరుకూడా ఉపయోగపడటం లేదన్నారు. ఈ ప్రాంత గోదావరి జలాలను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ ఈ ప్రాంత రైతాంగానికి పాలకులు తీవ్ర నష్టం చేస్తున్నారని అయన ఆరోపించారు. ఈ ప్రాంత రైతుల కోసం ఏర్పాటు చేసిన పాలెం వాగు ప్రాజెక్ట్ కూడా నిరూపయోగంగా మారిందన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నీళ్లను ఆదా చేయకుండా వేల క్యూసెక్కుల నీళ్ల గోదావరిలో వృథాగా వదిలేశారని ఆయన ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా యాసంగిలో వేసిన రైతుల పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి దశాబ్ద కాలం దాటుతున్న ఇంకా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కాలేదని అన్నారు. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్ట్‌ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించు కోకపోవడం అన్యాయం అన్నారు. ఈ ప్రాంత అధికార, ప్రతిపక్ష పార్టీలు పాలెం వాగు ప్రాజెక్ట్ పైన ఎందుకు మాట్లాడడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన యాసంగి పంటలు కళ్ళ ముందే ఎండి పోవడంతో రైతులు కన్నీటి పర్యంతం అయినట్లు ఆయన తెలిపారు. యాసంగిలో వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని నర్సింహా మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే యాసంగిలో వరి పంటలు ఎండిపోయిన రైతుల బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇర్ప బాబు, అట్టం శివ, చేలే బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పిస్తాం - ధైర్యంగా లొంగిపోండి

- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు





లెఫ్ట్ వింగ్ తీవ్రవాద భావజాలం ఔచిత్యాన్ని కోల్పోయిందని, ధైర్యంగా లొంగిపోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ పిలుపు నిచ్చారు. ములుగు జిల్లా పరిధిలోగల అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గల అండర్ గ్రౌండ్ మావోయిస్టు (యుజి) కుటుంబాలను సందర్శించి వారికి ఛత్తీస్‌ఘడ్‌లో గల ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా వివరించి అజ్ఞాతంలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రస్తుత పరిస్థితుల్లో సాధించేది ఏమీ లేదని, మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న తమ కుటుంబ వ్యక్తిని లొంగిపోవాల్సిందిగా కోరుతూ ప్రభుత్వం ద్వారా అందే రివార్డులను లొంగిపోయినవారికి అందజేయడానికి జిల్లా ఎస్పి సిద్ధంగా ఉన్నారని స్థానిక సీఐ, ఎస్ఐలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పరిధిలో వివిధ యూజీ క్యాడర్ కుటుంబ వ్యక్తులను సందర్శించడం జరిగిందన్నారు. తాడ్వాయి మండలంలో కాల్వపల్లి గ్రామంలోని బడే చొక్కారావు అలియాస్ దామోదర్ యొక్క అమ్మని, బంధువులను కలిసి వారి సమస్యలుఅడిగితెలుసుకొన్నారు. పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది వెళ్లి కలవడం జరిగిందన్నారు. వనం వీడి జనంలోకి రావాలని, వృద్ధాప్యంలో తనను చూసుకోవడానికి తన కొడుకు బడే చొక్కారావు తిరిగి వచ్చేయాలని, అతని తల్లి అయిన బత్కమ్మ కోరడం జరిగిందన్నారు. పోలీస్ ఉన్నతాధికారుల నుండి కూడా అన్నివిధాల సహకారం ఉంటుందని వారికి పోలీస్ తరపున చెప్పడము జరిగిందన్నారు. పస్రా భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి జిల్లా సెక్రెటరీగా పనిచేస్తున్న కొయ్యాడా సాంబయ్య అలియాస్ గోపన్న అలియాస్ ఆజాద్, ముద్దుల గూడెం గ్రామం లోగలా తన తండ్రి భార్యను ఎస్ఐ కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించి వారి కుటుంబానికి అండగా 25 కేజీల బియ్యం కిరాణా సామాను అందజేశారు. ములుగు కనుకుంట్ల రాజు తండ్రి చంద్రయ్య రామచంద్రాపురం గ్రామం వారి అక్క, బావ లోన కిష్టయ్య చంద్రకళను కలిసి లొంగిపోవాలని కోరుతూ ఇంటి సరుకులు అందజేశారు. కన్నాయిగూడెం పులిసే పద్మ అలియాస్ గంగక్క అలియాస్ ఊరే అలియాస్ సోనీ గ్రామం తుపాకుల గూడెం మండలం కన్నాయిగూడెం వారి కుటుంబ సభ్యులను కలిసి లొంగిపోవాల్సిందిగా కన్నాయిగూడెం ఎస్ఐ కోరారు.ఏటూరునాగారం మండలం ఎస్ఎం అర్జున్ అలియాస్ రఘుపతి గ్రామం చిన్న గూగుల్లోపల్లి మండలం ఏటూరునాగారంలో గల తన చిన్న కూతురుని కలిసి ఛత్తీస్‌ఘడ్‌లో గల ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ లొంగి పోవాల్సిందిగా ఎటూరునాగారం ఎస్ఐ వారి కుటుంబ సభ్యులను కోరారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టుల సిద్ధాంతాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వామపక్ష తీవ్రవాద (ఎల్‌డబ్ల్యూఇ) భావజాలం క్రమేణా ఔచిత్యాన్ని కోల్పోయిందని,ఇది మావోయిస్టు పార్టీలో గల అగ్ర నాయకులు సభ్యులు గమనించాలని ధైర్యంగా పోలీస్‌ల ముందు లొంగిపోవాలని, లొంగిపోయిన వారికి వారి పేరు మీద ఉన్న రివార్డ్, పునరావాసం కల్పించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

బాల సదనం సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి టీ.మాధవి



ములుగు : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల సదనం (బాలికలు)ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి అండ్ సీనియర్ సివిల్ జడ్జి టీ.మాధవి సందర్శించారు. శనివారం బాలసదనంలో ఉన్న అనాథలు, పాక్షిక అనాథలకు అందుతున్న సౌకర్యాలు, వసతుల గురించి తెలుసుకొన్నారు. బాలలకు వసతి సౌకర్యాలు, భోజనం తదితర విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే. ఓంకార్, బాల సాధనం సూపరింటెండెంట్ వి. సుమతి, చైల్డ్ లైన్ కోర్డినేటర్ ఏ. నరేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి, కౌన్సిలర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో విద్యుత్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా, సమస్యల నివారణపై విద్యుత్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మల్చూర్ శనివారం తెలిపారు. జేఎల్ఎం, ఏఎల్ఎం, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ మెన్, ఫోర్మెన్లకు శిక్షణ, అవగాహన సదస్సును నిర్వహించారు. వినియోగదారులతో మర్యాదగా మాట్లాడుతూ విధులు, బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగేశ్వరరావు, ఏడీలు, ఏఈలు, సాబ్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే మురళీ నాయక్

నవతెలంగాణ-గూడూరు



కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండలంలోని టేకులతండా, ఏపూర్‌తండాలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవరెడ్డి, ప్రదీప్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, బొల్లికొండ మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం : అశోక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



విద్యతోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక, పునశ్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం నాడు కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగిన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన సురేష్ బిజ్జం ఆర్థిక సహకారంతో మొదటి విడత లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ మోహన్‌ను డాక్టర్ అశోక్ అభినందించారు. అనంతరం పాలిసెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట రామ నరసయ్య, రాజేంద్ర చారి, బాలశౌరి రెడ్డి, లక్ష్మినారాయణ, నాగేందర్, బిక్షపతిలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పునాది అంగన్వాడి కేంద్రాలు

- సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు, పాటలు, అందిస్తూ భవిష్యత్తులో గట్టి పునాదులుగా అంగన్వాడి కేంద్రాలు నిలుస్తున్నాయని మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో హౌసింగ్ బోర్డు, రాముతండా, సేవా నగర్, గ్యామ తండా, మైనార్టీ కాలనీ, అంగన్వాడి సెంటర్లు సంయుక్తంగా ఈసీసీఈ డేను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పర్యవేక్షించేందుకు వి.రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కారంపుడి జే.ఉమారాణి, ఎం.రజిని, ఎల్.విజయలక్ష్మి శారద, ఎండి.హలీమా, హెల్పర్లు మాధవి, సునీత, సాలమ్మ అరుణ, చోటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ



గూడూరు : మండల పర్యటన ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వాహనాన్ని గూడూరు ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో క్షుణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధన అమల్లో ఉన్నందున వాహనాలను తనిఖీ చేపట్టారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని దాత పూసల సుశాంత్ అన్నారు. తన తల్లి బొమ్మకల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూసల శిరీష జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాల విద్యార్థులకు పాఠ్య సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణతి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని తండ్రి, కొడుకు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బస్సు ఢీకొట్టడంతో తండ్రి కొడుకు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై మండలంలోని మాటేడు గ్రామ శివారు వద్ద శనివారం చోటు చేసుకుంది. చిన్న గూడూరు మండలం గుండంరాజుపెల్లికి చెందిన తండ్రి కొడుకులు జక్కుల హరీష్ (35) అతని కుమారుడు జక్కుల తేజ (5) బాలుడు ఇద్దరు కలిసి పల్సర్ బైక్ పై తొర్రూర్ నుండి దంతాల పల్లి వైపు వెళ్తుండగా మాటేడు శివారు ఉదయ పూర్వక హోటల్ ముందు ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

జయంతి జాతర సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహనీయుల జయంతుల జన జాతర సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్, గిరిజన సంఘం, వృత్తిదారుల సంఘాలు పిలుపు నిచ్చాయి. ఈ మేరకు శనివారం ఆయా సంఘాల నాయకులు ఒకప్రకటనలోపేర్కొన్నారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవనంలో జరిగే సభకు వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంవి రమణ, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు పాల్గొంటారని సంఘాల నాయకులు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, యమగాని వెంకన్న, బానోత్ వెంకన్న, మందుల మహేందర్ కోరారు.

జన జాతర సదస్సును జయప్రదం చేయండి

జనగామ : 27న పూలే, అంబేద్కర్ జన జాతర జనగామ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సామాజిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆవాజ్, రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సామాజిక సం ఘాల ఐక్య వేదిక కార్యాలయంలో జన జాతరకు సంబంధించిన కరపత్రం సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ఆవిష్కరించారు. మహనీయుల స్ఫూర్తితో కేంద్ర పాలకుల మతోన్మాదానికి మనువాదానికి మద్దతు ఇచ్చే పార్టీలను వ్యతిరేకిద్దామని సదస్సును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బొట్లశేఖర్, సాంబరాజు, బాల్నె వెంకటమల్లు, ఎండి హాజర్, ఆజ్మీరా సురేష్, సాదం రమేష్, మునిగెల రమేష్, మత్స్య కార్మిక సంఘం నాయకులు ఏదునూరి మదార్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి హాలియా, తుటి దేవదానం, మోట దేవేందర్, బొట్ల శ్రావణ్ కుమార్, గడ్డం యాదగిరి, కొలిపాక నరసింహులు, బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, భాషపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రం శివారులో చేపట్టిన న్యూ గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను మండల కేంద్రానికి చెందిన రైతులు శనివారం అడ్డుకున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నర్వ గ్రామం నుండి హనుమకొండ జిల్లా ఊరుకొండ వరకు న్యూ గ్రీన్ ఫీల్డ్ హైవే మండలంలోని మొగుళ్లపల్లి, మేదరమెట్ల, ఇస్సిపేట,, రంగాపూర్ గ్రామాల ద్వారా వెళుతుంది. తహశీల్దార్ సునీత ఆధ్వర్యంలో మండల అధికారులు సర్వే నిర్వహిస్తుండగా రైతులు పురుగుల మందు డబ్బాను పట్టుకొని నిరసన వ్యక్తం చేసి సర్వేను అడ్డుకున్నారు. జాతీయ రహదారికి ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయ భూములు ఇవ్వమని భూ నిర్వాసిత రైతులు తెలిపారు జాతీయ రహదారిలో చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాతల కాలం నుండి భూమిని నమ్ముకుని వ్యవసాయాన్ని చేస్తున్నామని ఇప్పుడు భూమి పోతే జీవనోపాధి లేకుండా పోతుందన్నారు. భూమి కోల్పోతున్న రైతులకు సమాచారం ఇవ్వకుండానే సర్వేను ఎలా చేస్తారని అధికారులను నిలదీశారు. కొంతమంది మహిళా రైతులు తమ భర్తలను కోల్పోయిన కూడా భూమిని నమ్ముకుని ధైర్యంగా ఆడ పిల్లలను చదివించామని ఇప్పుడు భూమిని కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. బలవంతంగా రోడ్డు



నిర్మాణ పనులు చేపడితే కుటుంబమంతా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అడ్లూరి రాజేందర్, తిప్పారపు వాణి, చెక్క రవి, మోడె కిషన్ రావు, తిప్పారపు మల్లాల్ రావు,నరేష్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ మాదిగ జాతి ని మోసం చేసిందని మూడు ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించలేదని అందుకు మాదిగ జాతిని సన్నద్ధం చేయడానికిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 22న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి లోని ఆర్కే గార్డెన్ కి విచ్చేయుచున్నారు. కావున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు మరియు మాదిగలు మరియు మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి శనివారం కోరారు.



కొయ్యూర్‌లో పెట్రోల్ కొరత.?

ఇబ్బందులు పడుతున్న వాహన యజమానులు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారి ప్రక్కనున్న పెట్రోల్ పంపులో మూడు వారాలుగా పెట్రోల్,డీజిల్ కొరత ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు,కొయ్యూర్ గ్రామంలో ఉన్న పెట్రోల్ బంకులో పెట్రో లు, డీజిల్ కటకట ఏర్పడి రెండు వారాలు దాటుతున్న పెట్రోల్ బంకు యజమాని పట్టించుకోవడం లేదని ద్విచక్ర, ఇతర వాహనదారులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బ్లాక్ అమ్ముతున్న పెట్రోల్,డీజిల్ లీటర్ పై అదనంగా రూ.20 నుంచి రూ.30 వరకు తీసుకుంటున్నట్లుగా వాహన యజమానులు వాపోతున్నారు.అసలే పొలాల కోతలు ప్రారంభం కావడంతో వరికోత మిషన్,ట్రాక్టర్ల యజమానులు మంథని,కాటారం పట్టణాల నుంచి డీజిల్ తెచ్చుకుంటున్న పరిస్థితి. బంకులో పెట్రోల్,డీజిల్ కొరత ఏర్పడి 20 రోజులు దాటినా సంబంధించిన అధికారులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం. అసలు ఉన్నట్లా.? మూత పడ్డట్లా,? అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



అంగన్వాడి కేంద్ర్రాల్లో ఆన్యువల్ డే

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఐసిడిఎస్ పరిధిలోని మహాదేవపూర్ సెక్టార్ లోని బీర సాగర్, సూరారంసెక్టార్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకుసూపర్వైజర్లు నాగరాణి, రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు, తల్లిదండ్రులకు అభివద్ధి సూచిక కార్డులను అందజేసి కార్డు లోని అంశాలను వివరించారు. పిల్లలతో తయారు చేయించిన ప్రీస్కూల్ మెటీరియల్స్ ను తల్లులకు చూపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ రజిత దీపికా శోభారాణి చంద్రిక శాంత సంతోషి యుపిఎస్ ఎర్రయ్య తోపాటు ఆశా వర్కర్లు తల్లులుపిల్లలు పాల్గొన్నారు



మావోయిస్టు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మావోయిస్టు అగ్రనేత మతుడు సిరిపెల్లి సుధాకర్ ఆలియాస్ శంకర్ రావు కుటుంబాన్ని శనివారం పరామర్శించిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణరావు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మావోయిస్టు సిరిపెల్లి సుధాకర్ ఇటీవల చత్తీస్గఢ్ లో పోలీస్ ఎదురు కాల్పుల్లో భార్యాభర్తలు మతి చెందారు.కాగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుధాకర్ తల్లి రాజపోచమ్మ ఓదార్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్ గౌడ్ కామెడీ రత్నాకర్ రెడ్డి ఓరం సమ్మయ్య మెరుగు సంపత్ గుండెకు రెడ్డి రవీందర్ రెడ్డి

పెద్దంపేటలో వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపురం మండలంలోనిపెద్దంపేట గ్రామంలోశనివారం రాత్రి మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలోవాహనాల తనిఖీలు చేపట్టారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కొత్త వ్యక్తులు అనుమానితులుగ్రామాలలో ప్రవేశించకుండా ఈ వాహనాల తనిఖీలు చేపట్టినట్టుసిఐ తెలిపారు. అనంతరం అంబటిపెల్లి కిష్టాప్ పేట ఎనక పెల్లిరాపెల్లికోట గ్రామంలో సందర్శించారుఆయన వెంటఎస్సై చక్రపాణి సివిల్ సిఆర్పి పోలీసులు ఉన్నారు. పెద్దంపేట గ్రామంలో మహదేపూర్ సిఐ ఆధ్వర్యంలో ఎస్సై.చక్రపాణి సివిల్ మరియు సిఆర్పిఎఫ్ లతో కలిసి పెద్దంపేట గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు ఫైన్ విధించారు.



అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరుగ్యారంటిలు అమలు కాలేదు
- రైతులకు రుణమాపి ఏమైంది..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుధీర్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ఇచ్చి అధికారం చేపట్టిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మంత్రి బసవరాజు సారయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలను బెందిరించి అక్రమ అరెస్టులు చేసి బయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇటీవలే కాలంలో మున్సిపల్ మాజీ వైస్ చెర్మన్ కొత్త హరిబాబును పోలీసులు అక్రమంగా భూ కబ్జా చేశారని సంబందంలేని విషయంలో అరెసు చేశారని చెప్పారు. అధికారం వస్తది పోతది పోలీసు



అధికారులు అత్యుత్సహం చూపరాదని అన్నారు. కార్యక ర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన పార్టీ తరుపున అండగా ఉంటామని అన్నారు. కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివద్ధి, రైతు రుణమాఫీ, ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరుగ్యారంటీల అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుడు సుధీర్ కుమార్‌ను వరంగల్ ఎంపిగా అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అనంతరం సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమకారునిగా వరంగల్ పార్లమెంట్ అభివద్ధి కోసం కషిచేస్తానని, ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ హామీల అమలుకు పోరాటాలు చేస్తానని మీరు ఆదరించి ఎంపిగా గెలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాంబారి సమ్మారావు, మాజీ రాష్ట్ర వికళాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి జెడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతి రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ఎంపిపి మందల లావాణ్య విద్యాసాగర్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలి

- **డ్రైనేజీలో వ్యర్థాలు వేయకుండా నియంత్రణ చేయాలి.**
- **ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ జరగాలి**
- **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నవతెలంగాణ-భూపాలపల్లి

మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాలు లో భూపాలపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణపై మున్సిపల్, సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శాఖల మధ్య సమన్వయ లేకపోవడం వల్ల పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని అవాసాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత సంస్థదేనని స్పష్టం చేశారు.



పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని, పారిశుధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగకపోతే అట్టి వ్యర్థాలు మురుగు కాలువల్లో వేస్తుంటారని తద్వారా మురుగునీరు నిల్వలు పేరుకుపోతాయని అన్నారు. మున్సిపల్. కమిషనర్ సోమవారం నుండి అన్ని వార్డుల్లో ద్వి చక్ర వాహనంపై పర్యటించి అన్ని వార్డులను తనిఖీ చేయాలని తెలిపారు. ఎక్కడైనా వ్యర్థాలు పేరుకు పోతే తక్షణమే నోటీస్ జారీ చేసి ఫైన్ విధించాలని ఆదేశించారు. రామప్ప కాలానికి వెళ్ళు మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయానని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి,పొడి వ్యర్థాలు సేకరించాలని, నిరంతరాయంగా జరగకపోవడం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. వ్యర్థాలను ఆరు బయట వేస్తే జరిమానా విధించాలని అన్నారు. దుకాణాల ముందర వ్యర్థాలు వేయొద్దని వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని ఆయన సూచించారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సింగరేణి అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాలేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనికాలేశ్వరం అంతరాష్ట్ర చెక్పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం ఎస్సై భవన్ సేన ఆధ్వర్యంలోవాహనాన్ని తనిఖీలు చేపట్టారుఈ సందర్భంగాసరియైన ధ్రువీకరణ లేని వాహనదారులకు జరిమానా విధించిని అనుమానితులను ప్రశ్నించే వదిలిపెట్టారుపార్లమెంటు ఎన్నికల దష్ట్యాఈ వాహనాలు తనిఖీలు చేపట్టినట్టుఎస్సై తెలిపారు.ఈ తనిఖీల్లోస్థానిక సివిల్ సిఆర్పి పోలీసులు పాల్గొన్నారు.



మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నర్సరీలోని అన్ని మొక్కలను సంరక్షించాలని డిఆర్డిఓ నరేష్ అన్నారు. శనివారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని నర్సరీని,ఈజీస్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీలో ఉదయం 6 గంటలకు, సాయంత్రం ఏడు గంటల తర్వాత మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలు ఎక్కువ మంది వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ నెల నుండి కూలీ రేటు 300 పెరిగినందున ప్రతి ఒక్కరు కొలతల ప్రకారం పనులు చేసి 250 తగ్గకుండా పనులు చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ మంద వెంకటేష్, ఏపిఓ అలీమ్,టి ఏ రాము, పంచాయతీ కార్యదర్శి సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం ఉన్నారు.

సదరం క్యాంపుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 26న జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించనున్న సదరం క్యాంప్ కు అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుండి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని,గతంలో సదరం క్యాంప్ కు స్లాట్ బుక్ చేసుకొని రిజెక్ట్ అయిన వారికి మళ్ళీ అవకాశం ఉండదని వారు పేర్కొన్నారు.శారీరక 30మంది కొత్త వారికి,20మందికి రెన్యువల్, వినికిడి 15మంది కొత్తవారికి, 10మంది రెన్యువల్,మానసిక 15మంది కొత్త వారికి,10మంది రెన్యువల్ ,కంటి చూపు 20మంది కొత్త వారికి,05మందికి రెన్యువల్ కొరకు ఆన్ లైన్ స్లాట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడుతుందని, నిపుణులైన వైద్యాధికారులచే వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అర్హులైన వారికి అర్హత పత్రాలు జారీ చేస్తారన్నారు



పంట తరువాత మంట వద్దు..?

నవతెలంగాణ-మల్హర్ రావు

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సాంప్రదాయం వ్యవసాయ పద్ధతులపై అవగాహన లేకపోవడంతో ఏటా వ్యయం పెరుగుతోంది. ఎరువుల మోతాదు, మందుల పిచికారి ఇష్టారితిన వాడుతుండటంతో భూ సారం తగ్గి నష్టాలను కొనితెచ్చుకొంటున్నారు.రబీ పంట పూర్తి చేసుకొని ఖరీఫ్ పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో కొంతమంది రైతులు పొలంలో మిగిలిపోయిన కొయ్యకాలు, గడ్డిని కాల్చేస్తున్నారు. దీంతో పోషకాలు నశించి, భూసారం తగ్గుతుందని,ఇది పంట దిగుబడిపై ప్రభావం చూపుతోందని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు.

మంటతో భూసారానికి నష్టం....

నెలలో కార్బన్ తోపాటు మొక్కకు కావాల్సిన పోషకాలు ఉంటాయి. వరి కొత్త తరువాత పొలంలో కొయ్యకాలు, గడ్డిని నిప్పు పెట్టడంతో భూమిలో కార్బన్ శాతం తగ్గి మొక్కలకు సరిపడా పోషకాలు అందవు. ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే మరో 20 ఏళ్ళ తరువాత సాగు చేసే పంటలు తెగుళ్లకు తట్టుకోలేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నేల పైభాగంలో ఉండే సూక్ష్మ క్రిములు,కీటకాలు పంటలకు మేలు చేస్తాయని,పొలంలో మంట పెడితే ఇవి చనిపోయి ఎనలేని నష్టం మిగులుస్తాయని అంటున్నారు.

వెస్ట్ డి కంపోజర్ తో ప్రయోజనం...

.రైతులు నాటు వేసేందుకు డీ కంపోజర్‌ను నీటిలో కలిపి చల్లితే ప్రయోజనం ఉంటుంది. వరి గడ్డిని తగలబెట్టకుండా దుక్కి దున్నేటప్పుడు నీటితో పాటు డీ కంపోజర్ ను చల్లితే గడ్డి 20 రోజుల్లో కుళ్ళి పోతుంది. అనంతరం భూమి గల్లబారి నెలలో పోషకాలు విడుదల అవుతాయి. ఇలా విడుదల అయిన పోషకాలు పంటలకు తెగుళ్ల బారి నుంచి తట్టుకునే శక్తిని అందిస్తాయి. డి కంపోజర్ 5 బాటిళ్లు రూ.100 చొప్పున ఆర్డర్ పై పొందవచ్చు. ఇది రెండెకరాల భూమికి సరిపోతుంది.

ఇతరత్రా నష్టాలు...

పంట కాలం పూర్తియ్యాక రైతులు పొలంలో మిగిలిన వరి గడ్డి,పత్తి మొక్కలు, మిర్చి కట్టెలకు నిప్పు పెట్టడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. సాయంత్రం వేళ రైతులు పొలంలో మిగిలిన గడ్డి, కొయ్యకాళ్ళను కుప్పగా వేసి నిప్పు పెట్టి ఇంటికి వెళ్లిన సమయంలో మంటలు పెద్దవై సమీపంలో ఉన్న సెల్లకు వ్యాపించి ధాన్యపు రాసులు,గడ్డి వాములు తగలబడుతున్న సంఘటనలు నిత్యం చోటు చేసికుంటున్నాయి. ఇది కాక తీవ్రమైన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. అందువల్ల పంట చెలకు నిప్పుపెట్టవద్దని అధికారులు పేర్కొంటున్నారు.

చల్లబడిన వాతావరణం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని ఏజెన్సీలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మొన్నటి వరకు పగటి ఉష్ణోగ్రత 44 డిగ్రీల వరకు నమోదు కాగా శుక్రవారం 32, 33 డిగ్రీలకు పడిపోయింది. దీంతో ప్రజలు ఉపశమనం పొందారు. అక్కడక్కడ ఈ దురు గాలులు వచ్చాయి. ఆకాశం మేఘమృతమై ఉరుములు మెరుపులు చోటు చేసుకున్నాయి. మరో రెండు మూడు రోజులు వాతావరణం ఇదేవిధంగా ఉంటుం దని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. యాసింగి పంటలు పండించిన రైతులు జాగ్రత్త తీసుకోవాలని మండల అధికారులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఏజెన్సీలో వాతావరణం చల్లబడి ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు.



పంటకోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయవచ్చని ముఖ్య ప్రణాళిక అధికారి కె సామ్యూల్ తెలిపారు. శనివారం మండలంలోని కొరికిషాల గ్రామానికి చెందిన నర్ర కవిత పంట పొలంలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పుతో పంట కోత ప్రయోగం నిర్వహించగా 22 కిలోల 620 గ్రాముల దిగుబడి వచ్చిందన్నారు. అనంతరం గ్రామంలో ధరల వివరాలు, తేమశాతం తెలుసుకున్నారు.మండల కేంద్రంలో ఉన్న ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఉప గణాంక అధికారి అలివేలు, మండల ప్రణాళిక గణాంక అధికారి శిరీష, రైతులు పాల్గొన్నారు.



మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణలి-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సభలోమండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూసోమవారం పెద్దపల్లి నియోజకవర్గ సదస్సుకు విచ్చేస్తున్న మందకృష్ణ మాదిగ సభని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై సభని విజయవంతం చేసి మన చిరకాల వాంఛ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ధ్యేయంగా పని చేస్తున్న మందకృష్ణ మాదిగ కోసం మనం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎస్సి వర్గీకరణ ద్వారానే ఎస్సీలలోని 59 కులాలు సరి సమానంగా లబ్ది పొందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మలహర్‌రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగతో పాటు మహదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, మండల ఉపాధ్యక్షులు అంబాల వెంకటేష్, కొలుగూరి శ్రీకాంత్, ఇనుగాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వన సేవకులకు నర్సరీలలో మొక్కల పెంపకంపై శిక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఎంపీడీవో కే .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోశనివారం మహదేవపూర్ మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం ప్రక్కన ఏర్పాటు చేసిన వన నర్సరీ ప్రదేశంలో మండలంలోని సమస్త గ్రామాల వన సేవకులకు నర్సరీలలో మొక్కల పెంపకంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వన సేవకులకు పలు సూచనలు జారీ చేస్తూ బ్యాగుల్లో నాటిన ప్రతి మొక్క బ్రతికేలాగా వన సేవకులు చర్య తీసుకోవాలని, ఎండ తీవ్రతకు మొక్కలు చనిపోకుండా ఉదయం వేళలో మరియు సాయంకాలం వేళలో మొక్కలకు ప్రతి రోజు రెండు మార్లు నీటిని పట్టాలని సూచించారు. అంతేకాకుండా ప్రతివారం కలుపు మొక్కలను తొలగించాలని ప్రతి 15 రోజులకు ఒకసారి మొక్కలను షిఫ్టింగ్ మరియు గ్రేడింగ్ చేయాలని సూచించినారు. ఇట్టి శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో గారితో పాటు ఎంపీవో ప్రసాద్ ఉపాధి హామీ ఎపిఓ రమేష్, జెఈ శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు మహేందర్, తిరుపతి మండ లంలోని అన్ని గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, వన సేవకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

